1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
RK THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 175 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 17 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 175 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 17 May 2025 PAGES : 8 PRICE : 3/-

## భారత్ భద్రతా త్రివిధ దళాలకు

# ఆధ్యాత్మిక సంఘీభావం తెలుపుదాం

### భారత సైనిక బలగాలకు మరోసారి ధన్యవాదాలు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 16)

ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు వారికి మన తరఫున ఆధ్యాత్మిక సంఘీభావం తెలపడం అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందన్నారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు.

ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్' వేదికగా పవన్ కళ్యాణ్ శుక్రవారం ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 16)

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి వివిధ సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టడానికి సీఎం చంద్రబాబు బ్రాండే దోహపడిందన్నారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు శుక్రవారం నాడు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22 వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో పదివేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని లోకేశ్ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఏపీ గడ్డపై ఉత్పత్తి అయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా... దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుందని చెప్పారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రోడ్లపై గుంతలను పూడ్చలేకపోయిందని దుయ్యబట్టారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారన్నారు. అలాంటిది, ఇప్పుడు టీసీఎస్, టాటా ఎనర్జీతో పాటు పలు ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

## రూ.33,000 కోట్ల పెట్టుబడులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 16)

ఇంధన, పర్యాటక, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రూ.33,720 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థలు ముందు కొచ్చాయని ప్రభుత్వం పేర్కొంది. 19 ప్రాజెక్టుల ఏర్పాటుకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 34,621 మందికి ఉపాధి లభించనుందని తెలిపింది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఏటీసీ టైర్స్, వింగ్‌టెక్ మొబైల్స్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలతో పాటు వివిధ సంస్థల నుంచి అందిన పెట్టుబడుల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సచివాలయంలో గురువారం సమావేశమైంది. సీఎం మాట్లాడుతూ.. 'వైకాపా ప్రభుత్వ -మిగతా 2లో



## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్



4

## పాక్‌కు ఎరేసి ఉచ్చులోకి లాగిన భారత్.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసా..?

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

పాక్‌ను చావుదెబ్బ తీయాలని నిర్ణయించిన భారత్.. మే 10వ తేదీన ఓ ఎరను దానిపై విసిరింది. అనుకున్నట్లే ఆత్రంగా స్పందించిన ఇస్లామాబాద్.. భారత్‌కు అడ్డంగా దొరికిపోయి చావు దెబ్బతింది. చైనా విమానాలు.. తుర్కియే డ్రోన్లు అంటూ ఏవో మీడియా గంభీర ప్రకటనలు చేసిన పాక్.. దెబ్బకు కాళ్లబేరానికి వచ్చింది. అత్యంత



నాటకీయంగా జరిగిన ఈ పరిణామాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మే 9-10వ తేదీ రాత్రివేళల్లో భారత్‌లోని పౌర నివాసాలు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొన్న పాక్.. డ్రోన్లు, ఇతర ఆయుధాలతో దాడి చేసింది. దీంతో ఇక ఏమాత్రం ఊపేక్షించకూడదు అనుకొన్న భారత్ పాక్ కీలక స్థావరాలను ధ్వంసం చేయాలని నిర్ణయించింది. హెచ్‌క్యూ-9 గగనతల రక్షణ వ్యవస్థ (ఎస్-300కు చైనా వెర్షన్) అడ్డంకిగా మారిందని గుర్తించి వెంటనే.. తన డికాయ్ వ్యూహాన్ని తెరపైకి తెచ్చింది. వాయుసేన ఫైటర్ జెట్లను తలపించేలా సంకేతాలు పంపే కొన్ని రకాల డ్రోన్లను గాల్లోకి వదిలింది. ఇంకేముంది భారత ఫైటర్ జెట్లు దొరికాయనుకుంటూ పాక్ హెచ్‌క్యూ-9, సహా ఇతర రాడార్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేసింది. దీంతో ఇవి మోహరించిన ప్రదేశాలను గుర్తించిన భారత్.. హరూప్ తరహా ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించడంతో పాక్‌కు రాడార్ వ్యవస్థ దెబ్బతింది. ఇంకేముంది.. భారత్ పశ్చిమ, నైరుతీ కమాండ్ల నుంచి ఫైటర్ జెట్లు బ్రహ్మోస్, స్కాల్ప్, క్రిస్టల్ మేజ్, ర్యాంపేజ్ వంటి ఆయుధాలు ప్రయోగించింది. ఇవి నిరాటంకంగా -మిగతా 2లో

## ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)



భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి.చైనా, పాకిస్థాన్ నుంచి -మిగతా 2లో

## చరిత్రలో తొలిసారి.. తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ



మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూఢిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం."అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ -మిగతా 2లో

## పాక్ అత్యంత బాధ్యతారహిత దేశం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

పాకిస్థాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) పర్యవేక్షణలోకి తీసుకురావాలని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. పాక్ అత్యంత బాధ్యతారహిత దేశమన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకున్న చర్యల్లో అతిపెద్దదిగా ఆపరేషన్ సిందూర్ నిలిచిందని పేర్కొన్నారు. పాకిస్థాన్ అణ్వాయుధ బెదిరింపులను పెడచెవినపెట్టి మన సైన్యం తీసుకున్న చర్యలే భారత ఉగ్రవాద వ్యతిరేక దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. "భారత్‌కు పలుమార్లు పాకిస్థాన్ బాధ్యతారహిత అణు బెదిరింపులు చేయడాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఇప్పుడు శ్రీనగర్ సాక్షిగా ప్రపంచాన్ని నేనొకటి అడగాలనుకుంటున్నాను.. 'అసలు పాకిస్థాన్ చేతుల్లో అణ్వాయుధాలు సురక్షితంగానే ఉన్నాయా?' అని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు.



### పాక్ నిలబడినచోట నుంచి భిక్షగాళ్ల క్యూ మొదలు

"పాక్ ఉగ్రవాదుల్ని మన దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. మన సైనికుల గురి ఎంత కచ్చితంగా ఉంటుందనేది ప్రపంచానికి తెలుసు. ఒకసారి వారు గురిపెడితే ఇక శత్రువుల తలలు లెక్కపెట్టుకోవడమే. పాక్ గురించి ఏం చెప్పగలం? పాక్ ఎక్కడ నిలబడితే అక్కడి నుంచి భిక్షగాళ్ల వరస మొదలైనట్లు లెక్క. చిప్పపట్టుకుని మరోసారి ఐఎంఎఫ్ ముందు ఎలా నిల్చొందో విన్నారు కదా! మనదేశం మాత్రం ఐఎంఎఫ్‌కు రుణాలిచ్చే దేశాల విభాగంలోకి వచ్చింది. మీ శౌర్యపరాక్రమాలు నాకు తెలుసు. పహల్గాం వంటి దాడులపై మీలో రగులుతున్న ఆగ్రహజ్వాల కూడా నాకు ఎరుకే. దేశమంతటా ఇదే ఆగ్రహావేశాలు రగిలాయి. ఒంట్లో రక్తం సలసలా మరుగుతుంటే ఎలా ఉంటుందో తెలుసు. ఆ కోపావేశాలను సరైన దిశలోకి మళ్లించి, పహల్గాంపై మీరు ప్రతీకారం తీర్చుకున్న తీరు నాకెంతో ఆనందం కలిగించింది" అని రాజ్‌నాథ్ చెప్పారు. సైనిక సహకారంతో ఈ ప్రాంతం నుంచి ఉగ్రవాదాన్ని త్వరలోనే తరిమికొడతామని, మన సార్వభౌమత్వంపై ఏ ఒక్కరూ కన్నేయకుండా చేస్తామని ప్రకటించారు. సైన్యాన్ని చూసి దేశం గర్విస్తోందని, ఆ సందేశాన్ని ప్రజల తరఫున తాను శ్రీనగర్‌కు తీసుకువచ్చానని చెప్పారు.

### పాక్‌కు అదే ఏకైక మార్గం

పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ... ముష్కరులు దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి యత్నించారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "వారు మన నుదుటిపై దాడి చేశారు. మనం వారి ఛాతీని గాయపరిచాం. భారత వ్యతిరేక శక్తులకు తమ గడ్డపై ఆశ్రయం కల్పించకపోవడమే పాకిస్థాన్ గాయాలు నయం కావడానికి ఏకైక మార్గం. ప్రపంచంలో తమకు ఎక్కడా భద్రతలేదని ఉగ్రవాదులు, వారి నేతలు గ్రహించాలి. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ఎంతవరకైనా వెళ్తామని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు. -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# రూ.33,000 కోట్ల పెట్టుబడులు

విధానాలతో రాష్ట్రం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కోల్పోయింది. పారిశ్రామికవేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 11 నెలల్లోనే ఆరు సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించాం. మొత్తం 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాటి ద్వారా 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న వెంటనే ప్రాజెక్టు ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలకు శంకుస్థాపన చేశాం. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలే పెట్టుబడుల ఆకర్షణకు ప్రధాన కారణం' అని పేర్కొన్నారు. కొన్నిచోట్ల వ్యవసాయ వ్యర్థాలను తగలబెడుతున్నారని, దీన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అగ్రికల్చర్ వేస్ట్‌ను వినియోగించుకుని సర్క్యులర్ ఎకానమీగా మార్చే పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని అందించాలని సీఎం పేర్కొన్నారు.

**డాష్‌బోర్డు ద్వారా పనుల పురోగతి పర్యవేక్షణ**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్న సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తుండాలని అధికారులకు సీఎం సూచించారు. 'ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. వాటి పురోగతిని సమీక్షించాలి. పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ ఏర్పాటు చేయాలి. ఇకపై నిర్వహించే ఎస్ఐపీబీ సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు గతంలో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల పురోగతిని వివరించాలి' అని సీఎం ఆదేశించారు.

**కారవాన్స్ పాలసీ తీసుకొస్తాం**

పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్స్ పాలసీ సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు. 'దేవాలయాలకు వచ్చేవారికి ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. పర్యాటక రంగంలో హోటళ్లు, గదుల కొరత అధిగమించేందుకు 50 వేల గదులు అందుబాటులోకి తీసుకురావాలన్నది లక్ష్యం. గదుల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాలకు ఆధ్యాత్మిక శోభ పెంచే చర్యలు చేపట్టాలి' అని సీఎం సూచించారు.

## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూదిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిధి బృందంలో 5-6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ బృందాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వం వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నోఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం

ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి (%ఏశ్రీకష్టు%)కి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**నాడు వాజ్‌పేయిని ఐరాసకు పంపిన పీవీ..**

1994లో భారత్- పాకిస్థాన్ తీవ్ర ఉద్రిక్తతలను ఎదుర్కొన్న సమయంలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఇస్లామాబాద్.. యూఎన్ మానవ హక్కుల కమిషన్ (%ఏశ్రీకష్టు%)లో ఒక తీర్మానాన్ని సమర్పించడానికి సిద్ధమయ్యింది. దీంతో అప్పటి భారత ప్రధాని పీవీ నరసింహారావు పాక్‌పై దౌత్య వ్యూహాన్ని అమలుచేశారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను అక్కడి అధికారులకు వివరించడానికి ఐరాస వద్దకు భారత్ నుంచి బహుళ పార్టీల ప్రతినిధుల బృందాన్ని పంపారు. దీనికి దివంగత భాజపా నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ నాయకత్వం వహించారు. అప్పటి విదేశాంగ సహాయ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఫరూక్ అబ్దుల్లా ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో యూఎన్‌లో భారత రాయబారిగా ఉన్న హమీద్ అన్సారీ కూడా కీలక పాత్ర పోషించారు. వీరంతా కలిసి యూఎన్‌లో పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా ఎందుర్కొంటూ.. ఆ దేశం చేసిన తీర్మానాన్ని సమర్థవంతంగా పరిష్కరించారు. దీంతో ఇస్లామాబాద్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకుంది.

## పాక్ అత్యంత బాధ్యతారహిత దేశం

బలగాలతో ముచ్చటించిన రాజ్‌నాథ్... ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సైన్యాన్ని ప్రశంసించారు. సైనిక ఉన్నతాధికారులను కలిసి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. భారత్ సైన్యం కూల్చివేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సినాలతో కలిసి పరిశీలించారు. అంతకుముందు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా కశ్మీర్‌లో పర్యటించారు. సైన్యం కనపరిచిన పోరాటపటిమను కొనియాడారు. చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లో అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు.

## పాక్‌కు ఎరేసి ఉచ్చులోకి లాగిన భారత్.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసా..?

పాక్ వైమానిక దళ స్థావరాల పైకి దూసుకెళ్లాయి. వీటిల్లో బలమైన షెల్టర్లు, రన్‌వేలు, కమాండ్ సెంటర్లను దెబ్బతీసే పనిని బ్రహ్మోస్ చూసుకొందని ఓ ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. ఈ దాడి తర్వాత పాక్ తమ యుద్ధవిమానాలను సుదూరంలోని ఎయిర్ బేస్‌లకు మార్చేసింది. ఈ దాడికి సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులు వాడినట్లు అందులో పేర్కొన్నారు. మొత్తం మీద పాక్‌కు ఉన్న 12 అత్యంత కీలక ఎయిర్ బేసుల్లో 11ను భారత్ దెబ్బతీసింది.

**ఏమిటీ క్రిస్టల్ మేజ్.. ర్యాంపేజ్..!**

ఇది ఇజ్రాయెల్‌కు చెందిన గగనతలం నుంచి ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించే క్షిపణి. క్రిస్టల్ మేజ్-1(రాప్టర్), క్రిస్టల్ మేజ్-2 (రాక్స్) రకాలను భారత్ వాడుతోంది. ఈ ఆపరేషన్‌లో దేనిని వినియోగించిందో కచ్చితంగా తెలియదు. వీటి రేంజి మాత్రం రకాన్ని బట్టి 100-250 కిలోమీటర్ల మధ్యలో ఉంటుంది. 1,000 కిలోల బరువు ఉండటంతోపాటు.. 80 కిలోల పేలుడు పదార్థాలను తీసుకెళ్లగలదు. సుఖోయ్ వంటి యుద్ధ విమానాలు వీటిని ప్రయోగించగలవు. కదిలే లక్ష్యాలను కూడా ఇవి ధ్వంసం చేయగలవు. ఇక ర్యాంపేజ్‌ను ఇజ్రాయెల్‌కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ తయారుచేసింది. ఇది సూపర్ సోనిక్ లాంగ్ రేంజ్ ఎయిర్ టూ గ్రౌండ్ మిసైల్. హైవాల్యూ టార్గెట్లను ధ్వంసం చేయడం దీని ప్రత్యేకత. సుఖోయ్-30, మిగ్-29లు వీటిని ప్రయోగించగలవు. రక్షణశాఖకు ఇచ్చిన ప్రత్యేక అధికారాలతో వీటిని గతేడాది కొనుగోలు చేశారు. ఇవి స్పైస్ 2000 బాంబుల కంటే ఎక్కువ రేంజ్‌ని ఇవ్వగలవు. వీటిని దేశీయంగా కూడా ఉత్పత్తి చేయాలని వాయుసేన భావిస్తోంది.

**నాగోర్నో-కారోబాఖ్ ఎత్తులు ఇక్కడ పారలేదు**

నాగోర్నో-కారోబాఖ్ యుద్ధ సమయంలో అజర్‌బైజన్ కూడా సోవియట్ కాలం నాటి ఏఎన్-2 యుద్ధ విమానాలను డ్రోన్లుగా మార్చి.. అర్మేనియాపై తొలుత ప్రయోగించింది. దాని ఎయిర్ డిఫెన్స్‌లు వాటిని కూల్చాయి. ఈ సమయంలో అజర్‌బైజన్ దళాలు ఆ గగనతల రక్షణ వ్యవస్థ స్థావరాలను గుర్తించి వాటిపై దాడి చేశాయి. దీంతో అర్మేనియా గగనతలానికి రక్షణ లేకుండాపోయింది. అనంతరం అజర్‌బైజన్ డ్రోన్లు విజృంభించి విజయం సాధించాయి. దీనికి తుర్కియే వ్యూహరచన చేసింది. తాజాగా భారత్‌పై అలా చేద్దామని పాక్ చూసింది. మే 6-7 తేదీల్లో భారత్ పైకి వందల కొద్దీ తుర్కియే డ్రోన్లు పంపి.. ఎయిర్ డిఫెన్స్‌లను గుర్తించేందుకు యత్నించింది. కానీ, మన వ్యవస్థలు వాటిని కుప్పకూల్చి.. పాక్ వ్యూహాన్ని చిత్తు చేశాయి. కానీ, 10వ తేదీన భారత్ ఇలాంటి వ్యూహంతోనే డ్రోన్లు పంపి.. దాని గగనతల రక్షణ వ్యవస్థను కూల్చడం విశేషం..!

## ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..

భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. ఈ పద్దు కింద రూ.6,81,210 కోట్లను ప్రతిపాదించింది. 2024-25 బడ్జెట్ కేటాయింపుల (రూ.6.22 లక్షల కోట్లు)తో పోలిస్తే ఇది 9.53 శాతం అధికం. సవరించిన అంచనాల (రూ.6.41 లక్షల కోట్ల)తో పోలిస్తే 6.2 శాతం ఎక్కువ. తాజా కేటాయింపుల్లో కొత్త ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు పెద్దపీట వేశారు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతంగా ఉన్నాయి.రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టుకోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

## చరిత్రలో తొలిసారి.. తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు

మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపాం" అని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది.2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

# పొదుపు సరిపోదు ..పెట్టుబడులు కావాలి



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

జీవితంలో ప్రతి అవసరమూ డబ్బుతోనే ముడిపడి ఉంటుంది. ఉద్యోగం, వ్యాపారం ద్వారా ఆర్జిస్తున్నన్ని రోజులు ఎలాగో అలా అవసరాలు తీర్చుకుంటున్నా.. ఆ క్రమం తప్పని ఆదాయం ఆగిపోయిన రోజున ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితి రాకుండా ముందు నుంచే జాగ్రత్తగా ఉంటే మేలు కదా! భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడి ప్రణాళికలను రూపొందించుకోవడం ఎప్పుడూ అవసరమే. ఆ పెట్టుబడులను ఎంత తొందరగా ప్రారంభించామన్నదీ ముఖ్యం. ఇలా దాచిన సొమ్ముతో క్రమం తప్పని ఆదాయానికి బాటలు వేసుకోవాలి. అది ఎలాగో చూద్దాం.

**ఎంత పొదుపు? :** సంపాదించిన డబ్బులో నుంచి ఎంత పొదుపు చేయాలనే సందేహం చాలామందిలో ఉంటుంది. దీనికి ఒక ప్రామాణిక సూత్రాన్ని చెబుతుంటారు ఆర్థిక నిపుణులు. మీరు సంపాదించిన మొత్తంలో కచ్చితంగా 30 శాతం పొదుపు చేయాలి. పొదుపు చేసిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాలోనే ఉంచుకుంటే నష్టమే. ఈ మొతాన్ని పెట్టుబడులకు కేటాయించాలి. ఇప్పుడిప్పుడే సంపాదన ప్రారంభించిన వారికి ఆదాయం అంతగా ఉండకపోవచ్చు. కాబట్టి, వారికి కొంత మినహాయింపు ఉంటుంది. ఇలాంటి వారు తమ సంపాదనలో కొన్నాళ్ల పాటు ఎంత మిగులుతుందో చూసుకోవాలి. అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవాలి. అవసరమైన బీమా పాలసీలను తీసుకోవాలి. ఉద్యోగంలో చేరిన రోజు నుంచీ కనీసం 10 శాతమైనా పెట్టుబడులకు మళ్లించడం మంచిది.

**వైవిధ్యంగా.. నష్టపోకుండా :** మొత్తం పెట్టుబడిని ఒకే పథకంలో పెట్టడం ఆర్థికంగా సురక్షితం కాదు. పెట్టుబడులు ఎప్పుడూ వైవిధ్యంగా ఉండాలి. నష్టభయం ఉన్న పథకాలతో పాటు.. తక్కువ రాబడినిచ్చినా కష్టార్జితానికి కాస్త రక్షణ ఇచ్చేవీ మన జాబితాలో ఉండాలి. ఉదాహరణకు ఒక షేరులో మదుపు చేసినప్పుడు రెండేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. మొత్తం నష్టపోయే ప్రమాదమూ ఉంటుంది. అదే డెట్ ఫండ్లలో రాబడి తక్కువగా ఉంటుంది. వార్షిక సగటు రాబడి 8 శాతం వరకూ అంచనా వేయొచ్చు. వైవిధ్యంగా పెట్టుబడి పథకాల ఎంపిక ఉండాలనేది ఇందుకే. ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే.. మరీ ఎక్కువ వైవిధ్యమూ నష్టాన్ని కలిగిస్తుంది. ఒకే సమయంలో ఆరేడు పథకాలకు మించి ఎంపిక చేసుకోవద్దు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు, ప్రభుత్వ, కార్పొరేట్ బాండ్లు, స్థిరాస్తి, బంగారం ఇలా వైవిధ్యమైన పథకాల్లో పెట్టుబడులు ఉండాలి. ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ లేని పథకాల్లో అధిక వడ్డీ ఆశతో మదుపు చేయొద్దు. ఇలాంటి వాటిల్లో మోసపోయే అవకాశాలే ఎక్కువ. వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలి.రాబడి పెరిగేలా..

గతంతో పోలిస్తే ఇప్పుడు పెట్టుబడి విధానాల్లో చాలా మార్పులు వస్తున్నాయి. సాంకేతికత సహాయం తీసుకొని, పెట్టుబడులు పెట్టేందుకు వీలుంటోంది. దీంతోపాటు పలు సంస్థలూ పూర్తి డిజిటల్ విధానంలోనే ఆర్థిక సేవలను అందిస్తున్నాయి. వీటన్నింటిపైనా అవగాహన పెంచుకోవాలి. పథకాలను అర్థం చేసుకునేందుకూ ప్రయత్నం చేయాలి. అప్పుడే మంచి రాబడి అందుకునేలా పెట్టుబడులు పెట్టేందుకు సాధ్యమవుతుంది.

**లక్ష్య సాధనలో..** పిల్లల చదువులు, పదవీ విరమణ తర్వాత అవసరాల కోసం స్థిరంగా ఆదాయం ఉండాలని చాలామంది కోరుకుంటారు. అదే సమయంలో కొన్ని స్వల్పకాలిక అవసరాలకూ డబ్బు అవసరం ఉంటుంది. కారు కొనడం, విహార యాత్రలకు వెళ్లడం, ఇల్లు కొనడంలాంటి కోరికలూ ఉంటాయి. కాబట్టి, పెట్టుబడులు ఎప్పుడూ దీర్ఘకాలం కోసమే అనుకోవద్దు. 3-5 ఏళ్ల వ్యవధి కోసమూ మదుపు చేయాలి. ఇలాంటప్పుడు డెట్ పథకాలను పరిశీలించాలి. 7-10 ఏళ్లకు మించి వ్యవధి ఉన్నప్పుడే ఈక్విటీ పథకాల వైపు దృష్టి సారించాలి.

**కష్టమేమీ కాదు..** చిన్న మదుపరులు క్రమం తప్పకుండా క్రమశిక్షణతో మదుపు చేసేందుకు ఉన్న మార్గాల్లో మ్యూచువల్ ఫండ్లు ఒకటి. ఇందులోనూ క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో ప్రయోజనం చేకూరుస్తుంది. కరోనా తర్వాత నుంచి భారతీయ స్టాక్ మార్కెట్లు ఆకర్షణీయమైన లాభాలను అందించినట్లు మనం చూడొచ్చు. మధ్యలో కొన్ని హెచ్చుతగ్గులు వచ్చినా వాటి ప్రభావం దీర్ఘకాలిక మదుపరులపై తక్కువగానే ఉంది. పూర్తి సురక్షిత పథకాల్లో ఇప్పుడు వడ్డీ తక్కువగా అందుతోంది. ద్రవ్యోల్బణాన్ని తట్టుకోవాలంటే వీటితో సాధ్యం కాదు. దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకూ ఇవి అంతగా తోడ్పడవు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అందుకు అనువైన మొత్తాన్ని క్రమానుగత పెట్టుబడి విధానంలో మదుపు చేస్తూ వెళ్లమే సరైన వ్యూహం.

రాబోయే రోజుల్లోనూ ఈక్విటీ ఫండ్ల నుంచి సగటున 12-15 శాతం వరకూ వార్షిక రాబడిని అంచనా వేయొచ్చు. ఇప్పటి నుంచి ఒక వ్యక్తి నెలకు రూ.10వేల చొప్పున మ్యూచువల్ ఫండ్‌లో క్రమానుగత పెట్టుబడి విధానంలో 20 ఏళ్లపాటు మదుపు చేస్తారని అంచనా వేసుకుందాం. 20 ఏళ్లలో మొత్తం పెట్టుబడి రూ.24 లక్షలు అవుతుంది. దీనిపై సగటు వార్షిక రాబడి 15 శాతం అంచనా వేసుకుంటే.. రూ.1.5 కోట్ల నిధి జమ అయ్యేందుకు అవకాశం ఉంది. పెట్టుబడిని 20 ఏళ్లకు బదులుగా 25 ఏళ్లకు పొడిగిస్తే.. రూ.3.3 కోట్లు జమ కావచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిప్ ఒక్కటే కాకుండా.. ఏక మొత్తంలోనూ అప్పుడప్పుడూ పెట్టుబడి పెట్టే విషయాన్ని పరిశీలించాలి. అనిశ్చితి అధికంగా ఉండే ఈక్విటీ మార్కెట్లో ఇలా చేయడం వల్ల కాస్త నష్టభయం ఉండే అవకాశం ఉంది. కానీ, మార్కెట్ తగ్గినప్పుడల్లా కొంత పెట్టుబడి పెట్టడం వల్ల మంచి ఫలితాలే వస్తాయి. ఒకేసారి పెట్టుబడి కోసం హైబ్రిడ్ ఫండ్లు, బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్లను పరిశీలించవచ్చు.

## భారత్ దెబ్బకు కుదేలైన సెలెబీ షేర్: 10శాతానికి పైగా పతనం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 16)

తుర్కియేకు చెందిన సెలెబీకి భారత్ కొట్టిన దెబ్బ కాస్త గట్టిగానే తాకినట్లుంది. మే 16న ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేరు ధర ఏకంగా 10శాతం పతనమైంది. గత నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ 30శాతం ఆవిరైంది. సెలెబీ సబ్సిడరీ కంపెనీ ద్వారా భారతీయ విమానాశ్రయాలలో సరకుల రవాణాతోపాటు బహుళ సేవలను ఇన్నాళ్లూ అందించింది. కానీ, ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే ప్రభుత్వం పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతో పాటు తమ సైనికులను అక్కడకు పంపింది. దీంతో ఆగ్రహించిన భారత ప్రభుత్వం సెలెబీకి ఉన్న సెక్యూరిటీ క్లియరెన్స్‌లను రద్దు చేసింది.

మరోవైపు అదానీ ఎయిర్ పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీంతో ముంబయి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుల నుంచి అది బయటకు వెళ్లినట్లైంది. ఈ విషయాన్ని రెండు ఎయిర్ పోర్టులకు చెందిన ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీ ఎయిర్ పోర్ట్స్ హోల్డింగ్‌కు ముంబయి, అహ్మదాబాద్, మంగళూరు, గువహాటి, జైపుర్, లఖ్‌నవూ, తిరువనంతపురం విమానాశ్రయాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వ నిర్ణయం తర్వాత దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ కూడా తన ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. ఆ స్థానంలో ఏఐఎస్ఏటీఎస్, బర్డ్‌గ్రూప్‌తో కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.

ఇక తమది తుర్కియే కంపెనీయే కాదని తాజాగా సెలెబీ వివరణ ఇచ్చింది. ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. "తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ కుమార్తె సుమెయ్యి మా కంపెనీని నియంత్రిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. మా మాతృసంస్థలో ఆ పేరుతో ఎవరికీ హక్కులు గానీ, వాటాలు గానీ లేవు. అసలు మాది తుర్కియే సంస్థే కాదు. మా కంపెనీ యాజమాన్య హక్కులన్నీ సెలెబీయోగ్లు కుటుంబానికే పరిమితం. వారికి ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవు " అని కంపెనీ తమ ప్రకటనలో వెల్లడించింది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం


# దివ్యాంగులకు గుర్తింపు కార్డులు

**మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌తో సదరం స్లాట్ బుకింగ్**
**స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల్లో సదరం సర్టిఫికెట్లు**
**70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంజేఏవై వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**
**సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం పై అధికారులతో మంత్రి డోలా సమీక్ష**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 16)**

దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు అమరావతి వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పిఎంజెవై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు చేపట్టాలి. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం

# వృద్ధ మహిళ పై దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్



**కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన పోలీసులకు ఎస్పీ దామోదర్ అభినందనలు**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 16)**

జిల్లాలోని మార్కాపురంలో వృద్ధ మహిళపై దాడి చేసి ఆభరణాలు అపహరించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటన జరిగిన రెండు రోజుల్లోపే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడం పోలీసుల అప్రమత్తతకు నిదర్శనం. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నేతృత్వంలో ఈ దర్యాప్తు సాఫల్యంగా కొనసాగింది. ఈ నెల 14వ తేదీన అర్ధరాత్రి సమయంలో మార్కాపురం టౌన్ ఆర్ టి సి బస్టాండ్ వెనుక వైపున ఉన్న వెంకటేశ్వరనగర్‌లో నివసించే బండి రవణమ్మ (82) ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న బంగారు చైన్ మరియు చేతికి ఉన్న నాలుగు బంగారు గాజులను అపహరించారు.

# జిజిహెచ్ చరిత్రలో మైలు రాయి

**గుండెకు విజయవంతంగా స్టంట్ అమర్చిన వైద్యులు**
**పేద గుండెకు భరోసా... విజయవంతంగా స్టంట్ ప్రొసీజర్**
**గత నెల 11 న క్యాథల్యాబ్ ప్రారంభించిన మంత్రి సత్య కుమార్**
**వివరాలు వెల్లడించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలరావు,**
**కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ డి వెంకటేశ్వరరావు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**

జి జి హెచ్ ఒంగోలు ఇక పేద గుండెకు భరోసా కల్పించే దిశగా అడుగులు పడ్డాయి. గత నెలలో మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ప్రారంభమైన క్యాథల్యాబ్ నెల తిగకుండానే స్టంట్ వేసే స్థాయికి చేరుకుంది. లక్షల్లో కర్చు అయ్యే స్టంట్ ఉచితంగా ఒంగోలు జిజిహెచ్‌లో సాధ్యం కావడం గర్వకారణమని, ఈ ఘనత సాధించిన కార్డియాలజీ విభాగంలో వైద్యులను, సిబ్బందికి సూపరింటిండెంట్ డాక్టర్ ఏడుకొండల రావు అభినందించారు. జిజిహెచ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కరోనరీ యంజియో ప్లాస్టీ వివరాలను వెల్లడించారు. జిజిహెచ్‌లో ఎన్నో అరుదైన చికిత్సలు జరుగుతున్నాయి అని ఆ కోవలో స్టంట్ వేయడం మరో మైలు రాయి అని ఏడుకొండల రావు అన్నారు. చీఫ్ కార్డియాల జిస్ట్ డా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీలో ఆటో డ్రైవర్‌గా పనచేస్తున్న ప్రసాద్ అనే వ్యక్తి గుండె సంబంధిత జబ్బు అనుమానంతో జి జి హెచ్ కార్డియాలజీ విభాగంను సంప్రదించారని అతనికి యంజీయో గ్రామ్ చెయ్యగా గుండె కుడి వైపు రక్త నాళాల్లో ఆటంకాలను గుర్తించి వెంటనే స్టంట్ వేయ్యాలని సూచించారు. ప్రసాద్ నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుంది అని చెప్పిన మరుసటి రోజే ఎమర్జెన్సీ విభాగాల్లో జాయిన్ అయ్యారని, ఈ విజయాన్ని కార్డియాలజీ విభాగానికి తెలపడంతో వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించి కుటుంబ సభ్యుల అనుమతితో స్టంట్ అమర్చడం జరిగింది అన్నారు. 1.10 , 2.8 బెలూన్లు, 2.5 28 నంబర్ స్టంట్ వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం టెండర్ ద్వారా సరఫరా అవుతున్న స్టంట్‌లు అత్యంత నాణ్యమైన స్టంట్‌లు అని, వీటిని చెన్నై విజయ ఆసుపత్రి, ప్రఖ్యాత

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**

జిల్లాలో ఈ నెల 17న మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి హౌసింగ్ పురోగతి, జివిస్డబ్ల్యుఎస్, త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలు, ఉపాధి హామీ పథకం పనుల పురోగతి తదితర అంశాల పై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం బీట్ ద హీట్ కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పక్షులు, పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచాలన్నారు. ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాసీనిర్మాణాలను వేగవంతం చేయాలనీ, మే, 31 వతేదీ నాటికి జిల్లావ్యాప్తంగా 8 వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇంతవరకు 3 వేల 521 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినవని, మిగిలినవి ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు రూఫ్ లెవెల్ మరియు రూఫ్ లెవెల్ కాస్ట్ లో ఉన్న గృహాల నిర్మాణాలను పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు, వార్డ్ అమినీటి సెక్రెటరీ కి లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు ఇల్లు కట్టుకునే లబ్దిదారులను గుర్తించి వారి గృహ నిర్మాణ స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, త్వరగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తీ చేసేలా సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, అందుకనుగుణంగా పనిచేసి త్వరగా ఇళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ లో వున్న అంశాలను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పిల్లల ఆధార సీడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా జరిగేలా మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. వాట్సాప్ గవరెన్స్ సేవలపై రూపొందించిన క్యూ ఆర్ కోడ్ విధానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ప్రజలు ఎక్కడా తాగునీటికి ఇబ్బంది పడరాదని, అందుకనుగుణంగా సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పుర్తిచేయాలన్నారు. ఈ మాసం చివర నాటికి 1680 ఫారం పాండ్స్ నిర్మాణాలు పూర్తీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిపిఓ వెంకట నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, పశు సంవర్ధక శాఖ జేడి డా బేబీ రాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 16)

అనంతపురం ఇంద్రప్రస్థ జీఎంఆర్ కాంపౌండ్ నందు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె శ్రీ చరిత, రాహుల్ ఆదిత్యల వివాహ కార్యక్రమానికి సహచర ఎమ్మెల్యేలతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## మూడు పూరిళ్లు దగ్ధం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 16)

చేజర్ల మండలం ఆదురుపల్లి ఎస్టీ కాలనీలో గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.రెవిన్యూ అధికారులు శుక్రవారం ఉదయం ఘటనాస్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.ఎమ్మార్వో బి.మురళి మాట్లాడుతూ,ప్రభుత్వం తరఫున పూర్తి సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని,నష్టంపై నివేదిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఇతర ప్రభుత్వ శాఖలతో,ముఖ్యంగా హౌసింగ్ శాఖతో మాట్లాడి పక్కా గృహాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా మూడు బాధిత కుటుంబాలకు రూ.5,000, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సహాయ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న మార్కాపురంలో మినీ మహానాడు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 16)

టీడీపీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం ఈ నెల 19న ఉదయం 10 గంటలకు జరగనుందని ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సమావేశం మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఈ సమావేశానికి టీడీపీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరింది.

## మాచర్లలో తిరంగా యాత్ర

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 16)

ఆపరేషన్ సిందూర్ పేరుతో మన దేశ సైన్య శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటేందుకు భారత శౌర్య తిరంగా యాత్రను మాచర్ల పట్టణంలోని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు యాత్ర సాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శౌర్యపరాక్రమాలు చాటిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు వీర జవాన్లలకు శ్రద్ధాంజలి ఘటించేందుకే తిరంగా యాత్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారని ఆయన పేర్కొన్నారు. కావున ఈ యాత్రలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వృద్ధ మహిళ పై దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్

తీవ్రగాయాలపాలైన రవణమ్మ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**కేసు ఛేదన విధానం:** మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, సీఐ పి సుబ్బారావు, ఎస్ఐలు యం సైదు బాబు, యం రాజమోహన్‌రావు, పి అంకమరావు నేతృత్వంలోని బృందాలు ఘటనా స్థలంలో క్లూస్‌ను సేకరించి, సీసీ టీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో పాటు నిఘా సమాచారాన్ని బట్టి లోతుగా దర్యాప్తు చేపట్టారు. నిందితులు శుక్రవారం ఎన్ హెచ్ 565 హైవే శివార్లలో పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో కురుకుందుల మల్లిఖార్జున, కురుకుందుల వసుందర దండెబోయిన కాశీనాద్ ఉన్నారు. ఈ ముగ్గురు ఒకే వీధికి చెందినవారుగా, బాధితురాలికి పరిచితులే కావడం, మరియు ఆర్థిక సమస్యల కారణంగా ఈ దురాగతానికి పాల్పడినట్టు విచారణలో వెల్లడైంది.

**స్వాధీనమైన వస్తువులు:** నిందితుల వద్ద నుండి సుమారు 80 గ్రాముల బంగారం, ఒక బంగారు చైన్, సరుడు, నాలుగు బంగారు గాజులు స్వాధీనం చేసుకోగా, వాటి అంచనా విలువ రూ.6,40,000.

**పోలీసులకు ఎస్పీ ప్రశంసలు:** ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. కేసులో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అరుణగిరి, పి వెంకటేశ్వర్లు, కోటే నాయక్, షరీఫ్, ఎన్ కిషోర్ లు సమర్థవంతంగా పని చేసినట్టు ఎస్పీ తెలిపారు.

ఈ తరహా ఘటనల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా నివసించే వారు భద్రత చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. సమాజంలో నేరాల నివారణకు ప్రజల సహకారం కీలకమని పోలీసులు స్పష్టం చేశారు.



## జిజిహెచ్ చరిత్రలో మైలు రాయి



జయదేవ్ ఆసుపత్రిలో వాడుతున్నారు తెలిపారు. అలాంటి నాణ్యత గల స్టంట్ అమర్చిన ప్రసాద్ ఎంతో ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం మాపై వుంచిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వించిన ఆనందం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఇదే సర్జరీ రెండున్న లక్షల వరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వ్యయం అవుతుందన్నారు. పేషంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి సదుపాయాలూ వుంటాయని ఊహించ లేదన్నారు. విజయవంతంగా స్టంట్ వేసిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎం డాక్టర్ మాధవి లత, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు వున్నారు.

## దివ్యాంగులకు గుర్తింపు కార్డులు

చర్యలు చేపట్టింది. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంజేఏవై వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసిన ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 16)

అనంతపురంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ నివాసంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని సహచర ఎమ్మెల్యేలతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు.







## ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు భూముల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 16)

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ మర్రిపూడి మండలం రామయపాలెం గ్రామంలో రెండో విడత జరుగుతున్న రీసర్వే పనులను శుక్రవారం పర్యవేక్షించారు. జాయింట్ కలెక్టరు వారు గ్రామ సర్వేయర్లు రైతులకు ముందుగా నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో రీసర్వే చేస్తున్నారని, రైతులు మ్యుటేషన్, ఇతర తప్పులు ఏమైన ఉంటే ముందుగా తెలియచేసి సరి చేయించుకోవాలన్నారు. రీసర్వే పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి , డీఎస్ఎల్వో కె గౌస్ బాషా, డీఐఎస్ రాజేంద్ర ప్రసాద్, తహశీల్దారు జ్వాలాముఖి నరసింహారావు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# ఎట్టకేలకు ముగిసిన సర్వసభ్య సమావేశం



## పొత్తులతో ముగిసిన సర్వ సభ్య సమావేశం
## సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెద్ద గురవయ్య

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 16)**

మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ నే పథ్యంలో ఎంపీపీ తీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో ఎంపీపీ టిడిపి నాయకులకు తొత్తులుగా మారుతున్నారన్నారు. మండల కేంద్రంలో జరిగే సర్వసభ్య సమావేశానికి మాత్రమే ఎంపీటీసీలు పనికొస్తుంది తప్ప మిగతా గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీపీ సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం ఇచ్చే నిధులను ఇష్టరీతిలో టిడిపి వాళ్లకు పంచుతున్నారని ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వసభ్య సమావేశం కోరం కావడానికి మాత్రమే ఎంపీటీసీలు ఆహ్వానాన్ని అందిస్తున్నారు తప్ప గ్రామాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేద్దామని ఆలోచన ఎంపీపీ కి లేదన్నారు. గ్రామాలలో నుంచి వచ్చే సమస్యలు ప్రజాప్రతినిధులు ఎంపీడీవోకు విన్నవించుకున్న వైసీపీ వాళ్ల సమస్యలు తీసుకొచ్చినప్పటికీ అవి పరిష్కరించడంలో తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తున్నాడని సర్పంచులు ఎంపీటీసీలు వాపోతున్నారు. టిడిపి వాళ్ళు చెప్పిన మాటలు విని వైసిపి వాళ్ళు చెప్పిన సమస్యలు గాలికి వదిలేస్తున్నారని వారు వాపోతున్నారు. దీంతో సర్వసభ్య సమావేశాన్ని మధ్యలోనే నిలిపివేసి ప్రజా ప్రతినిధు బయటికి వెళ్లారు. కనీసం మండల సర్వసభ్య సమావేశం జరిగితే మండల స్థాయి అధికారులు కూడా సమావేశంలో హాజరు కాలేదని ప్రజా ప్రతినిధుల సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియని పరిస్థితిగా మారింది అన్నారు. మండల స్థాయి అధికారులు కొంతమంది వచ్చి కొంతమంది రాకపోతే సమావేశం ఎలా జరుగుతుందని ఎంపీటీసీలు మండిపడ్డారు. సమావేశం జరుగుతున్న మధ్యలోనే ఎంపీటీసీల సర్పంచులు బయటికి వచ్చేసారు. దీంతో సమావేశం తూతూ మంత్రంగా అధికారులు కొనసాగించారు. దీంతో కొద్దిపాటిగా ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులతో సమావేశం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సమస్యలు అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు.. గ్రామాల్లో సమస్యలు ఎంపీటీసీలు తీసుకువచ్చినప్పటి వెంటనే వారి సమస్యను మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం ఊహించకుండా పరిష్కరించాలన్నారు. ఎంపీడీవో జాన్ సుందరం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడమే అధికారుల బాధ్యత అన్నారు. వైసీపీ టీడీపీ తేడా లేకుండా ప్రజల సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న వెంటనే మండల స్థాయి అధికారులకు విన్నవించుకుంటే సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

---

# 4 వరసల రహదారి వినుకొండ అభివృద్ధికి కొత్త మలుపు

## గుండ్లకమ్మపై వంతెనల పూర్తితో ప్రయాణకష్టాలకు చెల్లు
## నాగిరెడ్డిపల్లి - కొత్తపాలెం మధ్య గుండ్లకమ్మపై వంతెన పనులు పరిశీలించిన జీవీ, మక్కెన

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 16)**

రాష్ట్ర ప్రభుత్వ సహకారం, రూ.2,605కోట్లతో చేపట్టిన 4వరసల జాతీయ రహదారి వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి కొత్తమలుపని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. దానితో పాటు గుండ్లకమ్మ వాగుపై తలపెట్టిన వంతెనలు పూర్తితో ఈ ప్రాంత ప్రజల ప్రయాణకష్టాలు తీరడంతో పాటు రాయలసీమకు అనుసంధానం మరింత మెరుగుపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. రహదారుల వెంబడి పరిశ్రమల ఏర్పాటుతో ఎన్నోవిధాలుగా ప్రయోజనం లభించబోతుందన్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద వినుకొండ నియోజకవర్గం లో రూ.15.83 కోట్లతో నాగిరెడ్డిపల్లి - కొత్తపాలెం మధ్య గుండ్లకమ్మ నదిపై నిర్మిస్తున్న హై లెవల్ వంతెన పనులను శుక్రవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పరిశీలించారు. అధికారులు, గుత్తేదారును అడిగి పనుల పురోగతితో పాటు నాణ్యత వివరాలను తెలుసుకున్నారు. 7.5 మీటర్ల వెడల్పుతో 250 మీటర్ల పొడవుతో ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రూ.16.25 కోట్లతో చేపట్టిన ఈ బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తు న్నామని అయిదేళ్లు నిర్వహణ కూడా కాంట్రాక్టర్ బాధ్యతకే అప్పగించామన్నారు. ఇది ఫిబ్రవరి కల్లా, గోపనకొండ-పువ్వాడ మధ్య వంతెనను జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వంతెనల పూర్తితో వర్షాకాలంలో గుండ్లకమ్మ మీదుగా ప్రయాణ అవస్థ లు తప్పుతాయని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ రహదారికి కూడా దగ్గర అవుతుందన్నారు . రైతుల పంటల రవాణకు కొత్త వంతెనలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, దూరం తగ్గడం వల్ల పెట్రో ల్, డీజిల్ ఖర్చులు ఆదా అవుతాయన్నారు. వీటికి, అలానే 4వరస రహదారికి నిధు లు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎంతో రుణ పడి ఉంటామన్నారు. . గత వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో వీటికి కనీసం పునాదులు ఎందుకు తీయలేక పోయారని ప్రశ్నించారు. వినుకొండ నుంచే ప్రారంభమయ్యే 4వరస రహదారితో గుంటూరుకు గంటలోపే చేరుకోవచ్చని, అది ప్రజలకు, పరిశ్రమలకు కూడా వరమన్నారు. అందుకోసమే వినుకొండ సమీపంలో 100 ఎకరాలకు పారిశ్రామిక పార్కుకు గుర్తించి అభివృద్ధి చేస్తు న్నామన్నారు. త్వరలో మరిన్ని పరిశ్రమలు తెస్తామని, మంత్రి లోకేష్‌ను కూడా ఆవిషయంలో సహకారం కోరినట్లు తెలిపారు. ఒకవైపు హైదరాబాద్, మరోవైపు చెన్నైకి మంచి రోడ్ నెట్‌వర్క్ ఉండడం వినుకొండకు దీర్ఘకాలంలో మరెంతో మేలు చేయడం ఖాయంగా కనిపిస్తుందన్నారు.









# డిజైన్ స్లేట్ కార్మికుల కూలి రేట్లను వెంటనే పెంచాలి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 16)**

డిజైన్స్ స్లేట్ వర్కర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల కూలిరేట్లను వెంటనే పెంచాలని, చర్చల పేరుతో కాలయాపన మానుకోవాలని, పెరిగిన ధరలకు కూలీలను పెంచాలని స్థానిక పారిశ్రామిక వాడ లోని ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ పాత కూలిరెట్ల ఒప్పందం. ముగిసిన నూతన కూలీలను పెంచకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని అన్నారు. పెరిగిన నిత్యవసరంగాలతో ప్రస్తుతం ఇస్తున్న కూలీలు ఏమాత్రం సరిపోవటం లేదని. యాజమాన్యానికి నోటీసు ఇవ్వడంతో యాజమాన్యం చర్చలకు పిలవడం జరిగిందని అన్నారు. రెండు దఫాలా జరిగిన చర్చల్లో కార్మికులు ప్రస్తుతం ఒక డ్యూటీ కి చెల్లిస్తున్న రూ.297 ను రూ.371లుగా పెంచాలని కార్మికులు యజమానులకు తెలియజేయడం జరిగింది. యజమానులు కేవలం రూ.320లు మాత్రమే పెంచుతాము. అని చెప్పడంతో కార్మికులు కనీసం రూ.340లు ఇవ్వమని కార్మికులు డిమాండ్ చేయడం జరిగింది. యజమానులు మొండిగా వ్యవహరించడంతో చర్చలు వాయిదా పడ్డాయని తెలియజేశారు. యజమానుల మొండి వైఖరి నిరసిస్తూ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పిరుబెన్, డిజైన్స్ స్లేట్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి రాములు, ప్రకాశం, శేషగిరి మాబు బ్రహ్మయ్య, తిరుపాలు, శారా, ఓనర్స్ అసోసియేషన్ తరపున వెన్న పోల్ రెడ్డి, రావి రమేష్ రెడ్డి, గుప్తా ప్రసాద్, మోరా వెంకటేశ్వర్ రెడ్డి,దొండపాటి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ వ్యాధి నిరోధించేందుకు ప్రతిజ్ఞ






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 16)**

ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ అధికారి డాక్టర్ సుగుణకుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డెంగీ వ్యాధిని నిరోధించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. నా ఇంటి పరిసరాల్లో దోమలు పెరిగే నీటి నిల్వలను తొలగించేందుకు ప్రతిరోజూ పరిశీలించాలనుకుంటున్నామన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉంటామన్నారు. నీరు నిల్వ ఉంచే బాణాలు, డబ్బాలు మొదలైనవన్నీ మూతలు మూసి ఉంచుతామన్నారు. దోమకాటు నుండి రక్షణకు దోమతెరలు వాడతామన్నారు. నా కుటుంబాన్ని, నా సమాజాన్ని డెంగీ వంటి వ్యాధుల నుంచి రక్షించేందుకు ప్రామాణికంగా చర్యలు తీసుకుంటామన్నారు. డెంగీ నియంత్రణలో నావంతు పాత్ర పోషిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. చిన్నజాగ్రత్త - పెద్ద రక్షణ ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగున్ కుమార్, సీహెచ్‌వో విజయలక్ష్మి, పీహెచ్ఎన్, హెల్త్ అసిస్టెంట్ ఎల్ శ్రీనివాసరెడ్డి, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నిర్మూలిద్దాం




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 16)**

స్థానిక ప్రాథమిక వైద్యశాల నుంచి శుక్రవారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ నివాస ప్రాంతంలోని ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా చూడాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకునే పాత్రలు తొట్టి మరియు ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, రోడ్లకు ఇరువైపులు ఉన్న సైడ్ కాలువలలో చెత్త వేయకుండా, మురుగునీరు సాఫీగా వెళ్లేటట్టు చూడాలని, దోమల కొట్టకుండా ఇంటి కిటికీలకు, తలుపులకు జాలి ఏర్పాటు చేయాలని, దోమ కాటుకు గురి కాకుండా శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులను వాడాలని, అలాగే రాత్రిళ్లు ఇంటి బయట నిద్రపోయేవాళ్లు దోమతెరలు వాడాలని, ఇళ్లల్లో దోమల నివారణ మందులు చెల్లించాలని, డెంగీ జ్వరము అకస్మాత్తుగా వచ్చే ఎముకలు, కండరములు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము డెంగీ వైరస్ వలన వస్తుంది. ఏడిఎస్ దోమల ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుంది, కళ్ళల్లో నొప్పి, శరీరంపై చిన్నపాటి దుద్దర్లు డెంగీ జ్వరం లక్షణాలు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే మనం డెంగీ జ్వరం రాకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు, సూపర్వైజర్లు సురేష్, సుజాత, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెంబర్ బాష మరణం బాధాకరం

## వైసీపీ టీచర్స్ ఫెడరేషన్
## రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 16)**

ఉలవపాడు మండలం స్థాయిలో ఏ ఆఫీసులో అయినా పని ఏర్పడితే గుర్తుకొచ్చే పేరు మెంబర్ భాష. సుదీర్ఘకాలం రాజకీయాల్లో మెలుగుతూ అందరికీ అందరివాడిలా కనిపించే మనిషి భాష భాయ్ వారి మరణం చాలా బాధాకరం అని వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలి రెడ్డి అన్నారు. శుక్రవారం వారి భౌతిక కాయానికి నివాళి అర్పిస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారితోపాటు కరేడు గ్రామ నాయకులు మేకనబోయిన చెంచులు, కలికి శివారెడ్డి నివాళులర్పించారు.

## ప్రపంచ డెంగీ దినోత్సవం ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 16)

మండలంలోని కాకర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి రుచిత ప్రపంచ డెంగీ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఏడుకొండలరావు,హెల్త్ సూపర్వైజర్ శ్రీకాంత్ సన్ఆఫ్ శ్రీనివాస కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ వీరాంజనేయులు , ఫార్మసిస్ట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రతి ఇంట్లో నీళ్లు నిలవ లేకుండా చూసుకోవాలన్నారు. డెంగీ వ్యాపిస్తుందని అవగాహన కల్పించారు. దోమతెరలు వాడుకోవాలని చెప్పారు. కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పనికిరాని కూలర్లు , మూత లేని వాటర్ ట్యాంకులు, ఫ్రిజ్లో వాటర్ నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నలూరులో 47.2 మిల్లీమీటర్ల వర్షం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 16)

మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వేకువ జామున 3 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. గత కొద్దిరోజులుగా అధిక ఉష్ణోగ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత మేరకు ఊరట కలిగిస్తుందని అంటున్నారు.



రాబోయే రోజుల్లో వర్షాకాలంలో మండలంలో ప్రజలు, పొలం వెళ్లే రైతులు, పశు పోషణ రైతులు, గొర్రెల కాపరులు ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉంటుందన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# యాక్షన్ ప్లాన్ ప్రకారం గ్రూపు సభ్యురాలికి అవసరమైన బ్యాంక్ లింకేజీ నిధులు అందజేయాలి

### డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 16)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాక్షన్ ప్లాన్ ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాలు ప్రతి డ్వాక్రా మహిళ సభ్యులకి అందేలా చూడాలని డిఆర్డిఏ, వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణ వెలుగు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని శివరాయనపేట గ్రామ సంఘాల సమావేశంలో పిడి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మండలంలోని 1022 సంఘాలకు సంబంధించి,10, 202 మహిళల జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఇంటి నిర్మాణం కోసం, గృహ అవసరాల నిమిత్తం మరియు పిల్లల చదువు నిమిత్తం అవసరమైన రుణము ఏ నెలలో అవసరం అవుతుందో ఎంత మొత్తం అవసరమవుతుందో గత నెలల్లో ప్రతి ఒక్క సభ్యురాలను సందర్శించి సంవత్సరానికి అవసరమైన జీవనోపాదుల మరియు వ్యక్తిగత అవసరముల ప్లాన్ తయారు చేయడం జరిగింది. ఈ యాక్షన్ ప్లాన్ ప్రకారం ఏ నెలలో ఏ సభ్యురాలికి అవసరమైన అమౌంటు బ్యాంకు లింకేజీ ద్వారా మరియు శ్రీనిధి ద్వారా సీఐఫ్ ద్వారా మరియు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రుణము రూపంలోనూ మరియు అందుబాటులో ఉన్న సబ్సిడీ అమౌంట్ ద్వారా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని పిడి తెలియజేశారు.ఈ ఈ విషయాలను సంఘంలో చర్చించి తీర్మానం ద్వారా ఆమోదించి ఎంసీపీ ద్వారా బ్యాంకులకు మరియు స్త్రీ నిధి సీఐఫ్ మరియు సబ్ ప్లాన్ ద్వారా సభ్యులు ఏర్పాటు చేయదలసిన జీవనోపాధి కార్యక్రమం నకు అవసరమైన రుణము ఇవ్వటం జరుగుతుందన్నారు,ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు ప్రతి నెలలో అవసరమైన సభ్యులకు ఎంసీపీ ద్వారా అవసరమైన రుణము అందించటం జరుగుతుంది, అదేవిధంగా సంస్థ గత నిర్మాణంలో భాగంగా ప్రతి సంఘము నిర్ణయించిన స్థల%శీ%లో నిర్ణయించిన తేదీ ప్రకారము నెలకు ఒక సమావేశము ఏర్పాటు చేయాలన్నారు,ఈ సమావేశ స్థల%శీ%ను జియో ఫెన్సింగ్ ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి నెల అదే స్థల%శీ%లో సంఘ సమావేశం జరపాలని తెలియజేశారు, అదేవిధంగా సభ్యుల పేస్ రికగ్నైజేషన్ కూడా గుర్తించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ విధానం ద్వారా సంఘాలలో పారదర్శకత పెరిగి అన్ని విషయాలు అందరికీ తెలియపరిచే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిఎం ఎల్. కోటేశ్వరరావు,సీసీ ఎజ్రా, రామయ్య మండల సమాఖ్య కోశాధికారి మరియమ్మ వివోఏ మాధవి, సంఘాలలోని సభ్యులందరూ పాల్గొన్నారు.







# ఒంగోలులో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)

ఆపరేషన్ సింధూర్ లో భారత దేశ సైనికుల ధైర్య సాహసాలను త్యాగాలను కొనియాడుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు,డ్వాక్రా మహిళలు, మెప్మా గ్రూపు సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన తీరంగా ర్యాలీ చర్చి సెంటర్ ట్రంకు రోడ్డు మీదగా అద్దంకి బస్టాండ్ కర్నూలు రోడ్డు బైపాస్ వరకు సాగింది. ర్యాలీ లో పాల్గొన్న యువత భారత్ మాతాకీ జై... మురళి నాయక్ అమర్ రహే ఆపరేషన్ సింధూర్ కి జై నినాదాలతో దద్దరిల్లింది. 250 అడుగుల జాతీయ జెండాతో క్విస్ కాలేజీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పిస్తున్న సైనికులకు మద్దతు తెలపడానికి తామంతా ముందుంటామన్నారు.











# డ్వాక్రా, ప్రభుత్వ పథకాల రుణాలకు కూడా సిబిల్

### సహాయక సంఘాలు, యానిమేటర్లతో చీఫ్ విప్ జీవీ, మక్కెన సమావేశం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 16)

మారిన నిబంధనల్లో డ్వాక్రా రుణాలు మొదలు వివిధ ప్రభుత్వ పథకాల కింద ఇచ్చే రుణాలకు కూడా సిబిల్ స్కోర్ తప్పనిసరిగా మారిందని, ఆ విషయాన్ని ప్రజలందరు గమనించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. రూ.10 వేలు, 20 వేల నుంచి లక్షలు, కోట్ల రూపాయల రుణాలకు కూడా సిబిల్ బావున్న వారికే బ్యాంకులు అప్పులు ఇస్తాయని, ఆ విషయంలో అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. గొర్రెలు, మేకల పెంపకం రాయితీ రుణాలతో పాటు ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గారంటీ స్కీమ్ కింద ఇచ్చే అప్పులకి కూడా సిబిల్ స్కోరు బావుండాలన్నారు. శుక్రవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలు, యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు. పీఎం అజయ్- ఉన్నతి పథకం కింద వినుకొండ నియోజకవర్గానికి చెందిన 13 మంది సభ్యులకు రూ.24.50 లక్షల విలువైన చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక సాధికారిత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా బ్యాంకులు సిబిల్ రేటింగ్ అడుగుతున్నాయని గుర్తు చేశారు. ఆ విషయంలో అందరు అవగాహ నతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిబిల్ స్కోర్ బాగో లేకుంటే ఎవరు సిఫార్సులు చేసినా బ్యాంకులు అప్పులు రావని గమనించాలన్నారు. అందుకే ప్రతిఒక్కరు సకాలంలో రుణాలు చెల్లిస్తూ సిబిల్ స్కోర్ కాపాడుకోవాలన్నారు. పీఎంఈజీపీ పథకం కింద వినుకొండకు 156 మంది కి అవకాశం ఇచ్చారని అధికారులు వాటికి సిబిల్ స్కోర్ ఉన్న వారినే వెతికి ఎంపిక చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల రుణాలు తీసుకోవడంలో వినుకొండ ను పల్నాడు జిల్లా, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యం చేరు కున్నవారికి రూ.20వేల వరకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఇలా లోన్లు ఇప్పించడంలో, రుణాల రికవరిలో మొదటి స్థానంలో నిలిపిన వారికి మండలానికి ఇద్దరికి చొప్పున నగదు ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. ఇలా రుణాలు తీసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేవారు లాభసాటి, ఆధునిక వ్యాపారాలు ఎంచుకోవాలని సూచించారు.





# ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలి

## జనసేన నాయకులు కిషోర్ గునుకుల

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 16)**

గత ఎన్నికలలో రిగ్గింగ్ లేదా ఓటర్లను బెదిరించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని ఈ సారి ఎన్నికలలో పోటీచేయకుండా అనర్హులుగా ప్రకటించాలని జనసేన నాయకులు కిషోర్ గునుకుల అన్నారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఓ నందన్ అధ్యక్షతన మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్‌లో ఆల్ పార్టీస్ తో ఈరోజు నెల్లూరు సిటీకి సంబంధించిన మంత్లీ ఎలక్షన్ మీటింగ్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు,నెల్లూరు అర్బన్ ఎమ్మార్వో,ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఇతర ప్రభుత్వ అధికారులతో సిటీ ఓటర్ జాబితా గురించి సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరఫున ఏపీ టెడ్కో చైర్మన్, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు,జనసేన జాతీయ మీడియా ప్రతినిధి,క్రమశిక్షణ విభాగపు హెడ్ వేములపాటి అజయ్ సూచనలతో జిల్లా ప్రధాన కార్యదర్శి సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకుల తోపాటు సిటీ కమిటీ సభ్యులు బత్తిన శ్రీకాంత్,కేదారి మనోజ్ పాల్గొన్నారు. ఈ మీటింగ్ లో జనసేన పార్టీ సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకులు మున్సిపల్ కమిషనర్‌ని ఈ కింది అప్పిలు చేశారు. గత ఎన్నికలలో రిగ్గింగ్ లేదా ఓటర్లను బెదిరించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని ఈ సారి ఎన్నికలలో పోటీచేయకుండా అనర్హులుగా ప్రకటించాలి. గత ఎన్నికల్లో చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వ్యక్తులు ఈ సారి ఎన్నికలలో పోలింగ్ ఏజెంట్లుగా, బూత్-స్థాయి అధికారులుగా లేదా ఎన్నికల ప్రక్రియలో ఏ పాత్రలోనైనా వ్యవహరించడానికి అనుమతించకూడదు. సున్నితమైన పోలింగ్ బూత్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయండి మరియు రిగ్గింగ్ లేదా ప్రాక్సీ ఓటింగ్ను నిరోధించడానికి వాటినిప్రత్యక్షంగా పర్యవేక్షించండి. గతంలో ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన చాలా మంది పౌరుల పేర్లు లేవు. ఓటర్ల జాబితా ధృవీకరణ మరియు సవరణ కోసం పారదర్శకమైన ప్రక్రియను కొనసాగించాలి. గతంలో ఓటు వేయడానికి బయటి నుండి వ్యక్తులను తీసుకువచ్చినట్లు నివేదికలు వచ్చాయి. కఠినమైన ఐడీ ధృవీకరణ, నివాస తనిఖీలను అమలు చేయాలి. అన్ని పార్టీలకు స్పష్టమైన హెచ్చరికలను జారీ చేయండి - డబ్బు, మద్యం లేదా బహుమతులు ఇచ్చే ఏ అభ్యర్థి లేదా పార్టీ అయినా వెంటనే అనర్హులుగా ప్రకటించబడాలి. 2021లో నామినేషన్ల సమయంలో కొంతమంది స్వతంత్ర లేదా ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించారు. ఈసారి వారికి పోలీసు రక్షణ కల్పించాలి. యువ ఓటర్లు, పట్టణ ప్రాంతాల ఓటర్లు వల్ల ఓటింగ్ శాతం తగ్గుతుంది. అందుకే వారి కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మొదటి రోజు నుండే ఖచ్చితంగా అమలు చేయాలి. రాజకీయ పార్టీలు ప్రభుత్వ సిబ్బందిని లేదా వనరులను ఉపయోగిస్తే శిక్షించాలి. ఓటర్లకు సంబంధించి ఏ సమస్యకైనా వెంటనే స్పందించే స్థానిక టోల్-ఫ్రీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలి.






# మెరుగైన జీవనోపాధి కోసం శిక్షణా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**

మెరుగైన జీవనోపాధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని డాన్ బోస్కో ఐటిఐ సెంటర్లో మహిళలకు ఇస్తున్న టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న మహిళతో ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. వారి కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. మహిళలు కూడా ఆర్థికంగా సాధికారత సాధించాలని, స్వశక్తితో ఎదగాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగానే పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 31 సెంటర్లలో టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మూడు నెలల పాటు జరిగే ఈ ట్రైనింగులో ప్రస్తుతం 4233 మంది శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులందరూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.



# రావులకొల్లులో కిశోరి వికాసం

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 16)**

మండలంలోని రావులకొల్లు గ్రామంలో శుక్రవారం ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆమె మాట్లాడుతూ కిషోరి వికాస్ ప్రధాన ఉద్దేశం( 14-18 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు) వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచటం బాలికల ఆరోగ్యం, పోషకాహారం లైఫ్ స్కిల్స్ ,హక్కుల వంటి వాటిపై అవగాహన పెంచాలని, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, శారీరక అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వడం, బాలికా విద్యను ప్రోత్సహించటం, లైంగిక వేధింపులు ఇతర అన్యాయాలకు తగిన నివారణ చర్యలు తీసుకోవడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎన్.కృష్ణవేణి, పి.శిరీష, బి.హైమావతి, ఏ.డబ్ల్యు హెచ్ కోటమ్మ, ఝాన్సీ రాణి, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బస్టాండ్ ప్రాంగణంలో మెరుగైన సౌకర్యాలపై దృష్టి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**



బస్టాండ్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, ప్రాంగణంలో పారిశుధ్యము, దుకాణంలోని వాటర్ బాటిల్స్ , కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న ధరలు, విచారణ కేంద్రం, బస్సుల టైమ్ టేబుల్, ఫిర్యాదుల పెట్టె, పార్సెల్ కౌంటర్, తదితర విభాగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్‌లోని దుకాణాల్లో నిర్ణీత ధరల కంటే అధిక రేట్లకు ఏవైనా విక్రయిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ జి.సత్యనారాయణను ఆదేశించారు. ప్రాంగణంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి నెల మూడో శనివారం " స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నందున బస్టాండ్ ప్రాంగణాన్ని కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, నిర్దేశం చేశారు. బస్సుల కోసం బస్టాండ్లో వేచి ఉండే ప్రయాణికులకు అవసరమైన సీట్లు, ఫ్యాన్లు, టాయిలెట్స్‌లో సక్రమంగా నీరు ఉండేలా చూడాలని ఆదేశించారు. బస్టాండు ప్రాంగణంలో మంచి వాతావరణం ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఆయా విషయాలలో ప్రయాణికులకు ఏదైనా ఇబ్బంది కలిగితే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా ఒక ఫోన్ నంబరు కూడా అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, డిపో మేనేజర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ ఫణి కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.








# సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె

### 18 రోజులుగా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం

### జోరు వానలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని కమ్యూనిటీ హెల్తాఫీసర్లు స్పష్టం చేశారు. 18 రోజులుగా నిరసన తెలుపుతున్నా అటు ప్రభుత్వంగాని, ఇటు ప్రభుత్వ అధికారులుగాని కనీసం పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.గ్రామ ,కొండ ప్రాంతాల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తున్న తమపై ప్రభుత్వం కక్ష సాధింపుగా వ్యవహరించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కమ్యూనిటీ హెల్తాఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరింది. జిల్లా నలుమూలల నుంచి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు జోరు వాన నీ సైతం లెక్కచేయకుండా గర్భవతులు, చిన్న పిల్లల తల్లులు పెద్దసంఖ్యలో తరలొచ్చి సమ్మె లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి ఎంసిఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామీణ, కొండ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తాము అంకితభావంతో పని చేస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 538 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏపీ ఎంసీఏ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ గంటా ప్రసన్న, ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, పసుపులేటి శైలజ, దీప్తి, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏమి సాధించారని వేడుకలు, పండగలు

యుద్ధంలో ఉగ్రవాదులను ఎంతమందిని హతం చేశారో చెప్పాలి

ఎంతమంది భారతీయ సైనికులు ప్రాణాలు అర్పించారో వివరాలు వెల్లడించాలి

మృత వీర సైనికుల ఎన్ని కుటుంబాలను మోడీ పరామర్శించారో ఓదార్చారో చెప్పాలి

ఆపరేషన్ సింధూర్ పై శ్వేత పత్రం విడుదల చేయాలి

మనది స్వతంత్ర భారతమా లేక అమెరికా బానిస దేశమా

కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 16)
ఏమి సాధించారని ఆపరేషన్ సింధూర్‌ను మోదీ నిలిపివేశారో, దేశ ప్రజలు పండుగలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం ట్రంప్ చెప్పారనే సాకుతో యుద్ధం నిలిపివేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ లో ఎంతమంది భారతీయ సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారో మోడీకి తెలుసా అని ఎద్దేవా చేశారు. మృతి చెందిన ఒక్క భారతీయ సైనికుడికి మోడీ నివాళులర్పించిన దాఖలాలు లేవని,ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.నాటి ప్రధాని ఇందిరాగాంధీ కి ఉన్న తెగువ మోడీ లో లేదని విమర్శించారు.ఉగ్రవాదుల పేరుతో జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో ఎంతమంది పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.కేవలం ట్రంపు చెప్పారనే పేరుతో యుద్ధం ముగించడం సబబు కాదని అన్నారు.మనం స్వతంత్ర భారత దేశంలో బతుకుతున్నామా లేక అమెరికా తొత్తులు లాగా వ్యవహరిస్తున్నామా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎందుకు పండగలు విజయోత్సవ ర్యాలీలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలన్నారు. ఆపరేషన్ సింధూర్ పై పెట్టిన ఖర్చు,వినియోగించిన ఆయుధాలు, మృతిచెందిన సైనికులు ,హతమార్చిన ఉగ్రవాదుల సంఖ్యపై శ్వేత పత్రం విడుదల చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.

# అక్రమ మైనింగ్ ఇసుక తవ్వకాలపై వైసీపీ ఫిర్యాదు

# జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేత

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 16)
నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి..వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళిధర్ కలెక్టర్ ఆనంద్ ను కలిసి జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమొరాండం అందజేశారు. ఈ సందర్బంగా సైదాపురంలో అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలు, అలాగే నెల్లూరు సిటీ పరిధిలో నిబంధనలను విరుద్ధంగా యదేచ్ఛగా సాగుతున్న ఇసుక తరలింపు పై వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని.. కలెక్టర్ హామీ ఇచ్చారు. సైదాపురంలో అక్రమ మైనింగ్,కలువాయి లో పక్క రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించడంపై జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసామని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ తెలిపారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. బినామీ పేర్లతో అవినీతి పనులు చేస్తే.. ఎప్పటికైనా వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంత పెద్ద వారైనా.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని.. వారు ఖచ్చితంగా చర్యలు తీసుకొని విచారణ జరిపిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అక్రమాలే మళ్లీ చోటు చేసుకుంటే.. కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ఇసుక, క్వార్ట్జ్,శిలికా, మైనింగ్ ను టిడిపి నేతలు యదేచ్ఛగా దోచుకోవడమే పరమావధిగా మారిందన్నారు. వీటన్నింటిపై ఈరోజు జిల్లా కలెక్టర్ గారిని కలిసి, వెంకట నియోజకవర్గం, నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న.. అక్రమాల గురించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా నెల్లూరు సిటీ పరిధిలోని ఇసుక రీచ్ ల నుంచి.. అర్ధరాత్రి పూట అక్రమంగా టన్నులు కొద్ది ఇసుకను టిప్పర్ల ద్వారా .. ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని అన్నారు. వీటిని నియంత్రించేందుకు ఎవరు ప్రయత్నించిన.. రౌడీలను, గుండాలను, గంజాయి బ్యాచ్ ను ఇసుక రీచుల్లో మోహరించి..ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇలా తెలుగుదేశం పార్టీ.. విచ్చలవిడిగా అసాంఘిక శక్తులను పెంచి పోషించి.. నెల్లూరులో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు కారణమవుతుందన్నారు. నెల్లూరులో గడిచిన రెండు నెలల్లోనే 20 కి పైగా మర్డర్లు జరిగాయి అంటే .. వీరు పెంచి పోషిస్తున్న అసాంఘిక శక్తులే దీనికి కారణం అన్నారు. క్షణికావేశంలో హత్యలు చేసే స్థాయికి యువత వచ్చారంటే దీనికి మద్యం మత్తు, గంజాయే కారణమన్నారు. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లా నుంచి - కిరాయి హంతకులు నెల్లూరులో దొరికే పరిస్థితి తలెత్తడానికి.. రౌడీల్ని, గుండాలను పెంచి పోషిస్తున్న నేతలే కారణం అన్నారు. ఇలా విపరీతంగా హత్యలకు పాల్పడుతున్న వారికి.. నేతలే అండగా నిలుస్తుంటే.. ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మహిళలు అర్ధరాత్రి నిర్భయంగా రోడ్లపై తిరిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం .. కానీ ఈ రోజు.. పట్టపగలే మన బిడ్డలు రోడ్లపై తిరగాలంటే.. భయపడాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. అసాంఘిక శక్తుల ఆట కట్టించేలా చర్యలు చేపట్టాల్సిన పోలీస్ డిపార్ట్మెంట్.. చూస్తూ మౌనంగా ఉండిపోతుందన్నారు. ప్రతిపక్ష నాయకుల ఇల్లు, వారి ఆస్తులు ధ్వంసం చేయడంలో చూపించే.. ఆసక్తి.. అధికారులు ప్రజలకు సేవ చేయడంలో చూపించడం లేదన్నారు. కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదుల్లో.. ఇసుక రీచ్ ల్లో జెసిబిలు పెట్టి పెద్ద పెద్ద గుంతలు తవ్వి.. ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్‌కి కారణమవుతున్నారన్న విషయాన్ని తెలియజేశామన్నారు. మన ఇసుకను అక్రమంగా.. ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటన్నిటిపై కలెక్టర్ గారు సమగ్ర విచారణ జరిపి.. చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకు ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలపై.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన సామాన్యుడి పక్షాన వైఎస్ఆర్సిపి నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఉద్యోగుల ఐక్యతను చాటాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 16)
మార్కాపురం ఎన్జీవో హోంలో సాయంత్రం జరిగిన ఈసీ సమీక్ష సమావేశంలో తాలూకా యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ బి వి శ్రీనివాస్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ నాగేంద్రరెడ్డి అటెండ్ అయ్యారు. ఆఫీస్ బేరర్లు జిల్లా ఈసీ మెంబర్లు అందరూ హాజరయ్యారు. అధ్యక్షుల వారు ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఉద్యోగులకు జరిగిన జరుగుతున్న జరగబోవు కార్యాచరణను తెలియజేశారు. వారి నుండి సమస్యలను విన్నారు. సమస్యలను జిల్లా రాష్ట్ర అసోసియేషన్ల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు అసోసియేషన్లో గత బాడీ ఎన్నికలలో కేవలం నాన్ గెజిటెడ్ ఉద్యోగులు మాత్రమే ఉన్నారని, ప్రస్తుతం ఈ మధ్యకాలంలో గెజిటెడ్ ఉద్యోగులు కూడా భాగస్వాములైన కారణంగా ప్రతి ఒక్క ఉద్యోగి మన అసోసియేషన్‌లో ఉన్నారని నెంబర్ వన్ స్థానంలో మన అసోసియేషన్ ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ఈ అసోసియేషన్‌లో ఈ సంవత్సరం ఆఖరికి ప్రస్తుత బాడీ కాల పరిమితి పూర్తవుతుందని , ప్రతి ఒక్కరూ మూడు సంవత్సరాల సభ్యత్వం రూ.300లు ప్రతి ఉద్యోగి అసోసియేషన్‌కి చెల్లించి జిల్లాలో రాష్ట్రంలో మార్కాపురం తాలూకా ఉద్యోగుల బలాన్ని ఐక్యతను చాటాలని కోరారు.

## కాకాణికి బిగ్ షాక్

# బెయిల్ పిటీషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 16)
క్వార్జ్ అక్రమ మైనింగ్, గిరిజనులను బెదిరించిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటీషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు కొట్టివేసింది. అయితే ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేశారు. తన క్లయింట్ కు ఎలాంటి నేరచరిత్ర లేదని కోర్టును నమ్మించే ప్రయత్నం గోవర్ధన్ రెడ్డి న్యాయవాది చేశారు. ఎన్నికల సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్ చూసి ఆయన న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేశారు న్యాయమూర్తులు. కాకాణి నేరచరిత్రను ఆధారాలతో సహా కోర్టుకు నివేదించింది ప్రభుత్వ న్యాయవాది. బెయిల్ పిటీషన్ ను వాపస్ తీసుకుంటామని అభ్యర్థించిన కాకాణి న్యాయవాది. కేసు తీవ్రత, 7 వారాలుగా పరారీలో ఉండటం తదితర కారణాల నేపథ్యంలో కాకాణి న్యాయవాది వినతిని తిరస్కరించి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది సుప్రీం కోర్టు. ఇది ఇలా ఉంటే 7 వారాలకు పైగా కాకాణి పరారీలో ఉన్నారు.

# భారతదేశం సత్తాను ప్రపంచానికి చాటిన ఆపరేషన్ సిందూర్

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 16)
పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ భారతదేశం సత్తా ను ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భారత సైనిక శక్తి, సంకల్పానికి నిదర్శనంగా నిలిచిన ఆపరేషన్‌లో సైన్యం ధైర్యసాహసాలు, లక్ష్యాల్ని తుత్తునియలు చేసిన సాంకేతికతలపై అంతా ఆశ్చర్యపోయి చూస్తున్నారన్నారు. కశ్మీ ర్‌లో అమాయకులను బలితీసుకున్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ మేరకు సైనికులను అభినందిస్తూ శుక్రవారం వినుకొండలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమైక్యత, సమగ్రతను చాటేలా గీతాలు ఆలపించారు. భారత్ మాతాకీ జై, జైహింద్, వందేమాతరం వంటి నినాదాలు అంతటా మార్మోగాయి. ఈ సందర్భంగా మాట్లాడి న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శత్రుదేశంపై ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ పోరాటంలో అమరుడైన వీరజవాన్ మురళీనాయక్‌కు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి సీఎం చంద్రబాబు, ప్రభుత్వం కూడా అండగా నిలబడిందని, రూ.50 లక్షల నగదుతో పాటు 5 ఎకరాల భూమి ప్రకటించారన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆపరేషన్ సిందూర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి దేశానికి అండగా నిలబడ్డారన్నారు. 145 కోట్ల మంది భారత జాతి.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కుల, మతాలకు అతీతంగా తామంతా ఒక్కటేనని సమైక్యతను చాటి చెప్పారన్నారు. ఈ తిరంగా యాత్ర జాతీయ ఐక్యత చిహ్నమని, అన్నివర్గాల ప్రజల్ని ఒక్కతాటి పైకి తెచ్చి, సైన్యానికి గౌరవ వందనం, దేశభక్తిని బలోపేతం చేసే ప్రయత్నమని చెప్పారు. ఇకపై ఉగ్రవాదులు దేశంవైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా ఆపరేషన్ సిందూర్ నిర్వహించారని, ఈ పోరాటం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులతో పాటు జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విద్యార్థులు, యువత, కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన శివయ్య స్తూపం, కారంపూడి రోడ్డు, సురేష్ మహల్ రోడ్డు మీదుగా సాగింది.










On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com